



ప్రతిజ్ఞ చేయిస్తున్న కలెక్టర్ డాక్టర్ సిరి

లేబర్ కోడ్‌ల రద్దు కోసం ఉద్యమం ఉధృతం

- రైతు, కార్మిక సంఘాల ప్రదర్శన, ధర్నా



లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న రైతు, కార్మిక సంఘాల నాయకులు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్/జిల్లా పరిషత్

కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడులను రద్దుచేసి 44 కార్మిక చట్టాలను యధావిధిగా అమలు చేసేందుకు కార్మికులు, రైదుతు ఉద్యోగులు పోరాటాలకు, త్యాగాలకు, చివరికి బలిదానాలకు సిద్ధం కావాలని కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులను అమలు చేయడాన్ని నిరసిస్తూ, 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని, రైతాంగ ఉద్యమ సందర్భంగా రైతులు పండించిన పంటకు మద్దతు ధర చట్టం చేయాలని ప్రధాన డిమాండ్లతో కేంద్ర కార్మిక సంఘాలు కిసాన్ సంయుక్త మోర్చ ఆధ్వర్యంలో తలపెట్టిన దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా బుధవారం కర్నూలు ఆర్ఎస్ రోడ్డు నుండి వందల వందలాది మంది కార్మికులు, రైతులుతో ప్రదర్శన నిర్వహించి రైల్వే స్టేషన్ ముందు ధర్నా చేశారు. ఎఐటియుసి నగర కార్యదర్శి జి చంద్రశేఖర్, సిఐటియు నగర కార్యదర్శి నరసింహులు అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. అంజిబాబు, ఐఎన్‌పిసి జిల్లా అధ్యక్షులు భక్తకన్న, ఎఐయుటియుసి జిల్లా కార్యదర్శి ఎం.నాగన్న, ఎఐకెఎస్ జిల్లా కార్యదర్శి పంపన్న గౌడ్, కె.రామకృష్ణ, ఎకెఐఎంఎస్ జిల్లా నాయకులు వెంకటస్వామి, హరీష్, కాంగ్రెస్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జయసూర్య, ప్రకాష్‌రెడ్డి మాట్లాడారు. భారతదేశ కార్మిక వర్గం త్యాగాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలని దేశ సంపదను కొల్లగొడుతూ కార్పొరేట్లకు, పెట్టుబడిదారులకు, సంపదను పంచడానికి 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్లు కోడలు తెచ్చిందన్నారు. పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానానికి తూట్లు పొడుస్తూ 12 గంటల పని విధానాన్ని తీసుకువచ్చి కార్మికుల శ్రమను దోచుకునేందుకు పాలకులు కుట్రలు పన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడులను రద్దుచేసి 44 కార్మిక చట్టాలను యధావిధిగా అమలు చేసేందుకు కార్మికులు ఉద్యోగులు పోరాటాలకు, త్యాగాలకు, చివరికి బలిదానాలకు సిద్ధం కావాలని కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఢిల్లీ సరిహద్దుల్లో రైతాంగ ఉద్యమ సందర్భంగా దేశ ప్రధాని రైతాంగానికి క్షమాపణ చెప్పారని, రైతుల పండించిన పంటకు కనీస మద్దతు ధర చట్టాన్ని అమలు చేస్తామని, ఉద్యమ సందర్భంగా చనిపోయిన రైతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా చెల్లిస్తానని, అకారంగా రైతులను చంపిన బిజెపి మంత్రి కుమారునికి చట్టపరంగా శిక్షిస్తామని ఇచ్చిన హామీలు ఐదేళ్లయినా అమలుకు నోసుకోలేదన్నారు. తక్షణమే రైతాంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎఐటియుసి జిల్లా నాయకులు ఎన్.లెనిన్ బాబు,నగర నాయకులు, ఆటో యూనియన్ నాయకులు, బిఎస్ఎన్ఎల్ నాయకులు మహేశ్వర్‌రెడ్డి, ఎఐబిఎ నాయకులు నాగరాజు, శివకృష్ణ, ఇన్సూరెన్స్ యూనియన్ నాయకులు రఘు, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ఉద్యోగుల సంఘం నాయకులు సురేష్, హనుమంతరెడ్డి , మెడికల్ రిప్స్ యూనియన్ నాయకులు ప్రసాద్ శర్మ, జిల్లా కార్యదర్శి బసవరాజు, జివిసి హైదరాబాద్ రీజియన్ జాయింట్ సెక్రెటరీ రఘుబాబు ప్రసంగించారు.

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్/కర్నూలు క్రైమ్/వెల్దుర్తి

భారత రాజ్యాంగం ఆమోదించి నేటికి 76 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం కర్నూలు జిల్లా వ్యాప్తంగా రాజ్యాగ దినోత్సవం నిర్వహించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఓర్వకల్లు మండలం ఉయ్యాలవాడ గ్రామంలో ఏర్పాటు చేసిన 'రైతన్నా-మీకోసం' కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులతో కలిసి రాజ్యాంగ పీఠికను చదివి అందిరితో ప్రతిజ్ఞ చేయించారు. పోలీసు కార్యాలయంలో భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ ఎం. మహేష్ కుమార్, కర్నూలు అడిషనల్ ఎస్పి జి. హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పి కృష్ణ మోహన్ పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ... మన దేశానికి ఒక ప్రత్యేకమైన రాజ్యాంగం కావాలని అంబేద్కర్ లాంటి మహానుభావులు కృషి చేసి రాజ్యాంగాన్ని తీసుకువచ్చారన్నారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. అందరితో భారత రాజ్యాంగ పీఠికను చదివి వినిపించి, ప్రతిజ్ఞ చేయించారు. కర్నూలు డిఎస్‌పి బాబు ప్రసాద్, హోంగార్డు డిఎస్‌పి ప్రసాద్, ఆర్ఐలు నారాయణ, జావేద్, పోతలరాజు , ఆర్ఎస్ఐలు, ఎఆర్ పోలీసు సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

కర్నూలు కలెక్టరేట్ : రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు గౌరవించి అనుసరించాలని డిఆర్ఒ వెంకట నారాయణమ్మ పేర్కొన్నారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్. అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. రాజ్యాంగాన్ని గౌరవిస్తూ, అనుసరిస్తూ, రాజ్యాంగాన్ని కాపాడుతామని డిఆర్ఒ అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. కలెక్టరేట్ సూపరింటెండెంట్లు వెంకటేశ్వర్లు, ప్రకాష్ బాబు, ఇంద్రాణి, డిప్యూటీ తహశీల్దార్లు పాల్గొన్నారు.

వెల్దుర్తి : డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల, వెల్దుర్తిలో జిల్లా యువజన సంక్షేమ శాఖ సెట్కూరు ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సెట్కూరు సిఇఒ డాక్టర్ వేణు గోపాల్ మాట్లాడుతూ, దేశంలో నివసించే అన్ని మతాల ప్రజల మధ్య ఐక్యత, సమానత్వం నెలకొనేలా, ఎటువంటి వివక్షకు తావులేకుండా ప్రతి పౌరుడికి హక్కులు కల్పించే విధంగా భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేశారని పేర్కొన్నారు. తహసీల్దార్ చంద్రశేఖర్ వర్మ, కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీ ప్రసూనా మాట్లాడుతూ రాజ్యాంగం ప్రధాన్యతను వివరించారు. సెట్కూరు సూపరింటెండెంట్ శ్యామ్ బాబు, అధ్యాపకులు వరలక్ష్మి, అరుణ పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న అడిషనల్ ఎస్పీలు, తదితరులు

ప్రకృతి సేద్యానికి స్ఫూర్తి బాలభాస్కర్ శర్మ

- ప్రభుత్వ ప్రోత్సాహంతో ముందడుగు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ప్రభుత్వ ప్రోత్సాహంతో ప్రకృతి వ్యవసాయానికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు అంబా ఫార్మ్స్‌కు చెందిన యు.బాలభాస్కర్ శర్మ. వృత్తి రీత్యా సాఫ్ట్‌వేర్ ఇంజినీర్.. అయినా వ్యవసాయం మీద మక్కువతో, తన భూమిలో ప్రకృతి వ్యవసాయం చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలిచారు. కల్లూరు మండలం నాయకల్లు గ్రామానికి చెందిన యు.బాల భాస్కర్ శర్మ తన 8.5 ఎకరాల పొలంలో ఎలాంటి రసాయనాలను వాడకుండా, పూర్తి స్థాయిలో ప్రకృతి వ్యవసాయాన్ని చేస్తూ, మామిడి, జామ, సీతాఫలం, బొప్పాయి, అరటి, కొబ్బరి, సపోటా పండ్లతో పాటు అన్ని రకాల కూరగాయలు, ఆకుకూరలను పండిస్తున్నారు. 75 సెంట్లలో పాలీహౌస్ నిర్వహిస్తున్నారు. ఇందులో ఆకుకూరలు, కూరగాయలు పండిస్తున్నారు. ఇందు కోసం రెండు నెలల క్రితం వారికి ప్రభుత్వం నుండి రూ.8.5 లక్షల సబ్సిడీ కూడా లభించింది. ప్రకృతి ప్రేమికుడు, వ్యవసాయ శాస్త్రవేత్త సుభాష్ పాలేకర్ స్ఫూర్తితో శర్మ ప్రకృతి వ్యవసాయానికి నాంది పలికారు. ప్రభుత్వ ప్రోత్సాహం కూడా ఇందుకు తోడ్పడడంతో విజయవంతంగా ప్రకృతి వ్యవసాయం అమలు చేస్తున్నారు. ప్రతి సోమవారం కలెక్టరేట్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహిస్తున్న సందర్భంగా ఎక్కువ మంది అధికారులు, ప్రజలు సందర్శిస్తున్నందున కలెక్టరేట్‌లో శర్మ ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పండ్లు, కాయ కూరలు, ఆకు కూరలతో ఒక స్టాల్‌ను ఏర్పాటు చేస్తున్నారు. శర్మ ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పండ్లను వైజాగ్, విజయవాడ, హైదరాబాద్ నగరాలకు కూడా ఎగుమతి చేస్తున్నారు. కర్నూలు నగరంలో కూడా అంబా ఫార్మ్స్ పేరుతో ఒక ఆర్గానిక్ స్టోర్‌ను ఏర్పాటుచేసి అందులోగ్రాసరీస్, పండ్లు తదితరాలను విక్రయిస్తున్నారు. దాదాపు రూ. 45 లక్షల టర్నోవర్‌తో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల విక్రయాన్ని నిర్వహిస్తూ, పలువురికి స్ఫూర్తిని అందిస్తున్నారు శర్మ..

తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు

నేను వృత్తి రీత్యా ఐటి కన్సల్టెంట్‌ను.. సుభాష్ పాలేకర్‌కు ఏకలవ్య శిష్యుడిని.. వారి స్ఫూర్తితో, ప్రభుత్వ ప్రోత్సాహంతో 8.50 ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం చేస్తున్నాను. ఎలాంటి రసాయన ఎరువులు, పురుగుమందులు లేకుండా జీవామృతం, వేపనూనె, పంచగవ్య, దశపర్ణి కషాయం, అగ్నిఅస్త్రం, పుల్లటి మజ్జిగ లాంటి పదార్థాలతో సేంద్రీయ వ్యవసాయం చేస్తున్నా.. తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు కలిగినది ప్రకృతి వ్యవసాయం. 75 సెంట్లలో పాలీహౌస్ ఏర్పాటు చేశాను. ఇందులో ఆకుకూరలు, కూరగాయలు పండిస్తున్నా.. ఇందు కోసం రెండు నెలల క్రితం ప్రభుత్వం నుండి రూ.8.5 లక్షల సబ్సిడీ కూడా లభించింది. కర్నూలు కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం పండ్లు, ఆకు కూరలు, కూరగాయలు విక్రయించేలా అధికారులు ప్రోత్సహిస్తున్నారు. ప్రస్తుతం ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే ఉత్పత్తులపై ప్రజలు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారని శర్మ తన అభిప్రాయాలను పంచుకున్నారు..



అధికారులకు వివరిస్తున్న బాలభాస్కర్ శర్మ





ప్రకతి వ్యవసాయం పెంపునకు చర్యలు: కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి

జిల్లాలో ప్రకృతి వ్యవసాయానికి ప్రభుత్వం అధిక ప్రోత్సాహాన్ని ఇస్తోంది. అందువల్ల జిల్లాలో ప్రకృతి వ్యవసాయం పెంపునకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రకృతి వ్యవసాయం ద్వారా కలిగే లాభాలను వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారుల ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. జిల్లాలో 132514 ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం అమలు లక్ష్యం కాగా, ప్రస్తుతం 59546 ఎకరాల్లో 42675 మంది రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అమలు చేస్తున్నారు. నిర్దేశించిన లక్ష్యం మేరకు ప్రకృతి వ్యవసాయం అమలు సాగు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నాం.

పూర్తి సబ్సిడీతో ఎస్సీ, ఎస్టీలకు డ్రిప్ ఇరిగేషన్

- రైతన్న మీకోసం కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఎస్సీ ఎస్టీ రైతులకు 100శాతం రాయితీతో డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి పేర్కొన్నారు. బుధవారం ఓర్వకల్లు మండలం ఉయ్యాలవాడ గ్రామంలో ఏర్పాటు చేసిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..డ్రిప్ ఇరిగేషన్ చేయడం ద్వారా ఉన్న నీటిని వృధా కాకుండా పొదుపుతో నీటిని వాడుకోవచ్చన్నారు. డ్రిప్ ఇరిగేషన్‌కు ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ రైతులకు వంద శాతం సబ్సిడీ అందిస్తుందన్నారు.. ఇతరులకు 90 శాతం సబ్సిడీ ఉందన్నారు.. నీటి సౌకర్యం ఉన్న భూముల్లో డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటు చేసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ప్రకృతి వ్యవసాయంలో తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందుతారని, రసాయనాలు వాడకపోవడం వలన భూమి సారవంతంగా ఉంటుందని కలెక్టర్ తెలిపారు. రెండు ఎకరాల భూమి ఉన్న రైతు కూడా రెండు మూడు రకాల పంటలు సాగుచేయాలని తెలిపారు. వాటితోపాటు పాడి పరిశ్రమ, పశువులను పెంచడం ద్వారా ఆదాయంతో పాటు ప్రకృతి వ్యవసాయం చేయడానికి కూడా ఉపయోగపడుతుందని తెలిపారు. రైతులు పండించిన పంటలకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించేందుకు వీలుగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేసి రైతులకు అవగాహన కల్పించారు. జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఉద్యాన శాఖ అధికారి రాజ కృష్ణారెడ్డి, పశు సంవర్ధక శాఖ అధికారి హేమంత్‌కుమార్, ఓర్వకల్లు తహశీల్దార్ విద్యా సాగర్ పాల్గొన్నారు.



'రైతన్న మీకోసం'లో మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ సిరి



ఓ విభిన్న ప్రతిభావంతుడిని ఎత్తుకున్న డిఇఒ శామ్యూల్ పాల్

ఈ ఆనందం వెలకట్టలేనిది : డిఇఒ

ప్రజాశక్తి - కర్నూలు జిల్లాపరిషత్

కర్నూలు ఇండోర్ స్టేడియంలో ఆశ్చర్యకరమైన ఘటన చోటు చేసుకున్నది. ఇండోర్ స్టేడియంలో బుధవారం ఉదయం విభిన్న ప్రతిభావంతుల ఆటలు పోటీలు జరిగాయి. ముఖ్య అతిథి జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.శ్యామ్యూల్ పాల్ విభిన్న ప్రతిభావంతులైన పిల్లలు ఆలింగనం చేసుకున్నారు. దీంతో ఆశ్చర్యానికి, ఆనందానికి లోనైన జిల్లా విద్యాధికారి పిల్లల్ని ఎత్తుకొని వారితో ముచ్చటించారు. అనేక ప్రశ్నలు వేసి వారి మాటల్లో మాటలు కలిపారు. విభిన్న ప్రతిభావంతులైన ఈ పిల్లలకు అత్యంత శక్తి సామర్థ్యాలు ఉంటాయని, వీరిని సమాజం నిర్లక్ష్యం చేయడం, అవమానించడం , ఎట్టి పరిస్థితులలోనూ చేయ రాదన్నారు. సమాజ నిర్మాణంలో వీరిని కూడా భాగస్వామ్యం చేయాలని అన్నారు.

లేబర్‌కోడ్‌లు, నల్లచట్టాలను రద్దు చేయాలి

పత్తికొండ కార్మిక, రైతుసంఘాల నిరసన

ప్రజాశక్తి-పత్తికొండ

నూతన కార్మిక చట్టాలైన నాలుగు లేబర్ కోడ్‌లను , రైతును ఇబ్బందిపెట్టే నల్ల చట్టాలను రద్దు చేయాలని కేంద్ర బిజెపి ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలకి వ్యతిరేకంగా బుధవారం సిఐటియు, ఎఐటియుసి, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పత్తికొండ నాలుగు స్తంభాలు కూడలిలో నిరసన తెలిపారు. సిఐటియు మండల అధ్యక్షులు గోపాల్ అధ్యక్షతన వహించగా సిపిఎం మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాజా సాహెబ్, సిఐటియు మండల కార్యదర్శి ఎం. రవిచంద్ర, ఎఐటియుసి మండల కార్యదర్శి రంగన్న మాట్లాడారు. లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని , ప్రధాన మంత్రి ఐదేళ్ల క్రితం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం సీనియర్ నాయకులు రంగారెడ్డి, ఎఐటియుసి మండల అధ్యక్షులు నెట్టికంటయ్య, రైతు సంఘం నాయకులు కారప్ప, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు జై, హమాలి వర్కర్ సీనియర్ నాయకులు ఉరుకుందు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మంజు, రంగనాథ్, డివైఎఫ్ఐ నాయకులు దూదెకొండ కోడం దుగ్గెన్న తదితరులు పాల్గొన్నారు.



పత్తికొండలో నిరసన తెలపుతున్న రైతు , కార్మిక సంఘాల నాయకులు

లేఖిన విత్తన కంపెనీని సీజ్ చేయాలి

-కిసాన్ సీడ్ షాపుపై కఠినమైన చర్యలు తీసుకోవాలి

-ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ

ప్రజాశక్తి- కర్నూలు క్రైమ్

కర్నూలు మండలం నిర్జూరు గ్రామంలో 18 మంది రైతులకు నకిలీ వరి విత్తనాలు అంటగట్టి రైతులకు నష్టం చేసిన లేఖన కంపెనీని సీజ్ చేయాలని, వరి విత్తనాలు అమ్మిన కిసాన్ సీడ్స్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎ. కృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం కర్నూలు నగరంలోని కొత్త బస్టాండ్ వద్ద ఉన్న కిసాన్ సీడ్స్ షాపు ముందు బాధిత రైతులతో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేశారు. జి. రామకృష్ణ, ఎ.కృష్ణ మాట్లాడుతూ నకిలీ విత్తనాలను అరికట్టడంలో వ్యవసాయ శాఖ అధికారులు ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని చెప్పడానికి నిర్జూరు గ్రామంలో వరి విత్తనాలు సరఫరా చేసిన లేఖనా కంపెనీ కిసాన్ సీడ్స్ షాపు వైఖరి గురించి అర్థమవుతుందన్నారు. గత ఐదు వారాల క్రితం వరి నకిలీ విత్తనాలు సరఫరా చేశారని కలెక్టర్ కు రైతు సంఘం ఆధ్వర్యంలో బాధిత రైతులు విజ్ఞాపన పత్రం ఇచ్చారన్నారు. కలెక్టర్ వెంటనే వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించి రిపోర్టు ఇవ్వాలని ఆదేశించారన్నారు. వెంటనే వ్యవసాయ శాఖ అధికారులు అగ్రికల్చర్ ఆఫీసర్ కర్నూలు ఎడి కర్నూలు శాస్త్రవేత్తలు స్పందించి నిర్జూరు రైతుల వరి పొలాలను పరిశీలించారన్నారు. వారు అక్కడే ఈ విత్తనాలు నకిలీవని, కేడీలు ఎక్కువగా ఉన్నాయని ఒక ఎకరాకు 16 బస్తాలు నష్టపోయారని తెలిపారన్నారు. కంపెనీ యాజమాన్యం కిసాన్ సీడ్స్ షాపు యాజమాన్యం వారు సంయుక్తంగా చెప్పిన మాట ఏమనగా రైతులు ఎక్కడికి వెళ్ళవద్దని మీకు తగిన నష్టపరిహారం ఇస్తామని నమ్మబలికి ఆలస్యం అయితే రైతులు మిన్నకుంటారని ఒక దురుద్దేశంతో కంపెనీ కాలయాపన చేసిందని వారు మండిపడ్డారు. తక్షణమే కలెక్టర్, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి జోక్యం చేసుకొని నిర్జూరు వరి రైతులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో కిసాన్ సీడ్స్ షాపు ముందు నిరాహార దీక్షలను, వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. నిర్జూరు మాజీ సర్పంచి కృష్ణ, స్థానిక రైతులు వెంకటేశ్వర్లు, ఎం.గిడ్డయ్య, బి.బిడ్డయ్య, శ్రీనివాసులు, అయ్యస్వామి, సోమశేఖర్, శేషాద్రి, తదితరులు పాల్గొన్నారు.




కొత్త బస్టాండ్ కిసాన్ సీడ్స్ షాపు ముందు నిరసన తెలుపుతున్న నాయకులు

అగ్రిమెంట్ ప్రకారం జీతమివ్వాలి

-కార్మికులపై వేధింపులు ఆపాలి - సిఐటియు డిమాండ్

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల, మెడికల్ కాలేజ్, నర్సింగ్ కాలేజీ హాస్టల్, కంటి ఆసుపత్రి, క్యాన్సర్ ఇన్స్టిట్యూట్లలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు అగ్రిమెంటులో ఉన్న ప్రకారం జీతమివ్వాలని, వేధింపులు ఆపాలని కోరుతూ సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు.
సిఐటియు నగర ఉపాధ్యక్షులు సోలామన్ రాజు ఆధ్వర్యంలో పద్మావతి ఫెర్టిలిటీ ఏజెన్సీ ఆఫీసులో నగర ప్రధాన కార్యదర్శి విజయరామాంజనేయులు, హమాలి యూనియన్ రాష్ట్ర నాయకులు ఆర్.కృష్ణ, నగర ఉపాధ్యక్షులు కుమార్, నాగరాజు ఏజెన్సీ మేనేజర్ ఆనంద్ కు వినతి పత్రం ఇచ్చారు. కార్మికుల ఇబ్బందులు, బాధలు అయనకు వివరిస్తూ అగ్రిమెంట్ ఉన్న ప్రకారం కాకుండా కార్మికులకు తక్కువ శాతంజీతం ఇచ్చారని, కార్మికులకు హమాలి, గౌండ పని ఇతర పనులను అప్పజెపుతూ కార్మికులను వేధిస్తున్నారని తెలిపారు. కార్మికులకు వర్క్ మెటీరియల్ సేఫ్టీ మెటీరియల్ ఇవ్వడంలో కొంతమంది సూపర్వైజర్లు జాప్యం చేస్తూ వర్కర్లను ముద్దాయిలను చేస్తూ ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. నెల రోజులు పూర్తిగా పని చేసిన కార్మికులకు ఇఎస్ఐ, పిఎఫ్‌తో పాటు ఏజెన్సీ సర్వీస్ ఛార్జ్‌లు పోగా డే ఆఫ్ జీతాలతో కలిపి రూ.13960 ఇవ్వాల్సిన జీతాన్ని తక్కువగా ఇచ్చారని గుర్తు చేశారు. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశిస్తే కార్మికులకు నిరాశ మిగులు తుందన్నారు. ఏజెన్సీ అయితే మారింది కానీ కార్మికుల జీతాలు ఇవ్వడంలో మార్పు రాలేదని విమర్శించారు. కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల కార్మికుల సమస్యలపై రాష్ట్ర మంత్రి టిజి.భరత్ జోక్యం చేసుకొని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు.



ఏజెన్సీ మేనేజర్ ఆనంద్ కు వినతి పత్రం ఇస్తున్న సిఐటియు నాయకులు

ప్లాస్టిక్ వ్యర్థాల వాడకాన్ని నిషేధించాలి


ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్



ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ నియమాలు 2016 ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఆదేశాలను అనుసరించి నగరంలో ప్లాస్టిక్ వినియోగ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టుతున్నట్లు నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. బుధవారం ఆయన పారిశుధ్య విభాగ సిబ్బందితో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్లాస్టిక్ వ్యర్థాల తగ్గింపు, నిషేధిత ప్లాస్టిక్ నిర్మూలన, సింగిల్-యూజ్ ప్లాస్టిక్ పూర్తిస్థాయి అరికట్టడంపై దశలవారీ చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులకు దిశానిర్దేశాలు ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే జిల్లాస్థాయి కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసిన విషయాన్ని కమిషనర్ తెలిపారు. ఈ కమిటీలో జాయింట్ కలెక్టర్ (ఛైర్మన్), కమిషనర్ (కన్వీనర్), డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ సెంటర్, లేబర్‌శాఖ, వెయిట్స్ అండ్ మెజర్‌మెంట్స్, పొల్యూషన్ కంట్రోల్‌బోర్డ్, సిపెట్, మాన్యుఫ్యాక్చరింగ్ అసోసియేషన్ ప్రతినిధులు సభ్యులుగా ఉంటారని తెలిపారు. కమిటీ ప్రతి నెలా సమావేశమై మున్సిపల్‌స్థాయి కమిటీ నివేదికలను సమీక్షించి తదనుగుణంగా అమలు చర్యలు తీసుకుంటుందని వివరించారు. నగరపాలక పరిధిలో ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణను మరింత వేగవంతం చేయాలని సంబంధిత విభాగ సిబ్బందిని చేశారు. నిషేధిత ప్లాస్టిక్‌పై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి, ఉల్లంఘనలు గుర్తించిన చోట చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజల్లో ప్రత్యామ్నాయ వినియోగాలను ప్రోత్స హించేలా విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఇతర శాఖలతో సమన్వయం చేసు కుంటూ ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణ సమర్థవంతంగా అమలు చేయాలని కమిషనర్ ఆదేశించారు. జిల్లాస్థాయి కమిటీ నిర్ణయాల మేరకు చేపట్టిన చర్యల వివరాలను సమయానుసారంగా నివేదిక రూపంలో సమర్పించాలని ఆయన స్పష్టం చేశారు.

ఎపిసిగా లోకరాజు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్



సమగ్ర శిక్ష అభియాన్ అడిషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గా డాక్టర్ ఎన్‌బి లోకరాజు బుధవారం బాధ్యతలను చేపట్టారు. ఆయన ప్రస్తుతం డోంట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లెక్చరర్ గా పనిచేస్తూ ఫారిన్ సర్వీస్ డిప్యూటేషన్ కింద ఇక్కడికి వచ్చారు .కలెక్టరేట్లోని సమగ్ర శిక్ష అభియాన్ అడిషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ చాంబర్లో ఆయన అధికారికంగా బాధ్యతలు తీసుకున్నారు. సమగ్ర శిక్ష అభియాన్ సెక్టోరియల్ ఆఫీసర్లు ఇతర సిబ్బంది ఆయనను కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్ష ద్వారా చేపట్టే కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు.

ఆర్‌యులో ప్రొఫెసర్లకు బాధ్యతలు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రాయలసీమ విశ్వవిద్యాలయంలో పలువురు ప్రొఫెసర్లకు పలు బాధ్యతలు అప్పగిస్తూ వైస్ ఛాన్సలర్ వెంకట బసవరావు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. విద్యార్థుల వ్యవహారాల డీన్ గా ఎన్ టి కె నాయక్, ఎగ్జామినేషన్స్ డీన్‌గా ఎన్.నరసింహులు, అకాడమిక్ అఫైర్స్ డీన్‌గా సివి కృష్ణారెడ్డి, రాయలసీమ యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపల్ చీఫ్ వార్డెన్‌గా విశ్వనాథ్ రెడ్డిని నియమించారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్‌గా సివి సుందరానంద పుచ్చ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్‌గా భరత్ కుమార్ నియమితులయ్యారు.

రైతులకు అనుకూలంగా ఉండాలి

- జెసి నూరుల్ కమర్

ప్రజాశక్తి - ఆదోని రూరల్

పత్తి రైతులకు అనుకూలంగా వ్యవహరించి పత్తిని కొనుగోలు చేయాలని జెసి నూరుల్ కమర్ కోరారు. బుధవారం ఆదోని పత్తి మిల్లులో సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు జరుగుతున్న విధానాన్ని జెసి నూరుల్ కమర్ పరిశీలించారు. ఆయన రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ... సిసిఐ వారు ప్రభుత్వ నిబంధనల మేరకు పత్తి రైతులను అర్థం చేసుకొని పత్తిని కొనుగోలు చేయాలని కోరారు. ఈఏడాది అకాల వర్షాల వల్ల దాదాపు అన్ని పంటలూ నష్టపోయారని, అందులో పత్తి కూడా ఉందని తెలిపారు. జిన్నింగ్ మిల్లుల వారు ఈ విషయాన్ని గ్రహించి రైతులకు అనుకూలంగా వ్యవహరించి కొనుగోలు చేయాలని తెలిపారు. సిసిఐ వారు నిరాకరించిన.. రంగు మారిన పత్తిని, చెమ్మ చేరిన పత్తిని జెసికి చూపించారు. సిసిఐ వారు నిరాకరించిన పత్తిని మిల్లు యజమానులు రైతులను ఇబ్బంది పెట్టకుండా తప్పకుండా మంచి ధర ఇచ్చి కొనుగోలు చేయాలని ఆదేశించారు. సబ్ కలెక్టర్ (ఇన్‌ఛార్జ్) కొండయ్య, ఇన్‌ఛార్జ్ తహశీల్దార్ బాబు, మార్కెట్ యార్డు సెక్రటరీ గోవిందు పాల్గొన్నారు.



పత్తి కొనుగోలును పరిశీలిస్తున్న జెసి

200 పడకల ఆస్పత్రిగా అభివృద్ధి చేస్తాం

- పేదల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం - ఎమ్మెల్యే బీవీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఎమ్మిగనూరు ప్రభుత్వాస్పత్రిని 200 పడకల ఆస్పత్రిగా అభివృద్ధి చేస్తామని, పేదల ఆరోగ్యమే కూటమి ప్రభుత్వమే ధ్యేయమని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయ నాగేశ్వరరెడ్డి తెలిపారు. బుధవారం ఎమ్మిగనూరులో ఏరియా ఆస్పత్రి అభివృద్ధి కమిటీ ప్రతినిధులతో ఎమ్మెల్యే బీవీ సమీక్ష నిర్వహించారు. ఆస్పత్రిలో వైద్య సేవలు, సదుపాయాలు, ప్రభుత్వానికి పంపాల్సిన ప్రతిపాదనలపై చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఎమ్మిగనూరు ఏరియా ఆస్పత్రిలో వైద్యులు, సిబ్బంది అద్భుతంగా పని చేస్తున్నారన్నారు. విపక్షాలు ఆస్పత్రిపై దుష్ప్రచారం చేస్తూ వైద్యుల మనోస్థైర్యాన్ని దెబ్బతీస్తున్నాయని తెలిపారు. క్రిటికల్ కేర్ యూనిట్ మంజూరు చేయించేందుకు ఇప్పటికే కేంద్రానికి ప్రతిపాదనలు పంపామని గుర్తుచేశారు. ఎమ్మిగనూరు ఏరియా ఆస్పత్రికి అధునాతన వసతులు సమకూరాయని తెలిపారు. పేదలకు ఉచితంగా మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయని వివరించారు. పిపిపి పద్ధతిలో ఎమ్మిగనూరు ఏరియా ఆస్పత్రికి సిటీ స్కాన్ వస్తే పేదలకు తక్కువ ధరకే సేవలందుతాయని తెలిపారు. రూ.30 లక్షలతో ఆయుష్ భవనం కూడా కేంద్రం నుంచి మంజూరైందన్నారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ ఆది నగేష్, హాస్పిటల్ డెవలప్‌మెంట్ కమిటీ మెంబర్ అంబేద్కర్, టిడిపి మండల కన్వీనర్ కెఆర్.వెంకటేష్, టిడిపి పట్టణ అధ్యక్షులు మాచాని మహేష్, మార్కెట్ యార్డు చైర్మన్ కురువ మల్లయ్య పాల్గొన్నారు.




సమీక్షిస్తున్న ఎమ్మెల్యే బీవీ

గ్రామస్తుల రుణం తీర్చుకోలేనిది

- సర్పంచి రాధమ్మ

ప్రజాశక్తి - ఆస్పరి

ఆస్పరి గ్రామస్తుల రుణం తీర్చుకోలేనిదని సర్పంచి మూలింటి రాధమ్మ, కెడిసిసి బ్యాంకు మాజీ డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర తెలిపారు. బుధవారం ఊరు వాకిలికి సర్పంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సిఐ గంగాధర్, బిజెపి ఆలూరు ఇన్‌ఛార్జీ వెంకట రాముడు, జడ్‌పిటిసి దొరబాబు, టిడిపి మండల మాజీ కన్వీనర్ తిమ్మప్ప, జనసేన మండల కన్వీనర్ అరవింద్, సోమశేఖర్, వైస్ సర్పంచి వెంకటేశ్వరమ్మ, వార్డు సభ్యులతో కలిసి ఊరు వాకిలిని ప్రారంభించారు. గ్రామంలో కులమతాలకు అతీతంగా గ్రామ పెద్దలు, ప్రజలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దశాబ్దాల నుంచి ఊరు వాకిలి లేకపోవడంతో ఊరు బోసి పోయినట్టుగా ఉండేదన్నారు. ఊరు వాకిలి నిర్మాణంతో గ్రామానికి కొత్త శోభ వచ్చిందన్నారు. తన ఐదేళ్ల పదవి కాలంలో గ్రామాభివృద్ధికి సహకరించిన వార్డు మెంబర్లకు, గ్రామ పెద్దలకు, ప్రజలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఊరు వాకిలి నిర్మాణానికి దాదాపు రూ.40 లక్షలు పైగా ఖర్చు అయిందని చెప్పారు. వార్డు మెంబర్లకు, గ్రామ పెద్దలకు శాలువా, పూలమాల వేసి సన్మానించారు.



ఊరు వాకిలికి పూజలు చేస్తున్న రాధమ్మ

భగ్గుమన్న రైతు, కార్మిక సంఘాలు

ప్రజాశక్తి - ఆదోని

రైతు, కార్మికుల హక్కులను భంగం కలిగేలా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలని రైతు, కార్మిక సంఘాల నాయకులు భగ్గుమన్నారు. బుధవారం ఆదోనిలోని భీమాస్ కూడలిలో నిరసన చేపట్టారు. లేబర్ కోడ్‌లను వెనక్కి తీసుకోవాలని, 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని మున్సిపల్ మైదానం నుంచి నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. ఎఐటియుసి పట్టణ కార్యదర్శి బి.వెంకన్న అధ్యక్షత వహించారు. రైతు సంఘం అధ్యక్షులు కె.వెంకటేశులు, ఎఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి ఒబి.నాగరాజు, సిఐటియు జిల్లా నాయకులు ఈరన్న, పిఎస్.గోపాల్, తిప్పన్న, వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు లింగన్న, ఎఐటియుసి జిల్లా సమితి సభ్యులు షేక్షావలి మాట్లాడారు. అనేక పోరాటాలు, త్యాగాలు చేసి కార్మికులు సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేయడం తగదన్నారు. లేబర్ కోడ్‌ల వల్ల కార్మిక వర్గం త్యాగాలతో సాధించుకున్న 8 గంటల పని విధానం 12 గంటలకు మారుతుందని, జీతభత్యాల కోసం యజమానులతో బేరసారాలు ఆడే హక్కును కోల్పోతారని చెప్పారు. నాలుగు లేబర్ కోడ్‌లను వెనక్కి తీసుకొని 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశ కార్మిక వర్గాన్ని కూడగట్టి దేశవ్యాప్త ఆందోళన పునుకుంటామని హెచ్చరించారు. ఆటో యూనియన్ నాయకులు నాగరాజ్ పాల్గొన్నారు. **దేవనకొండలో** రైతు సంఘం మండల కార్యదర్శి సూరి అధ్యక్షతన తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. అంతకు ముందు స్థానిక అయ్యప్ప స్వామి గుడి దగ్గర నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ప్రజాసంఘాల కార్యకర్తలు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. వ్యకాస జిల్లా అధ్యక్షులు బి.వీరశేఖర్, ఎఐటియుసి జిల్లా నాయకులు ఎం.నరసరావు, ప్రజాసంఘాల నాయకులు కండప్ప, కృష్ణ, రాజశేఖర్, హరిశ్చంద్ర, బాలాజీ, వీరాంజి, శంకర్, నాగేష్, లక్ష్మణస్వామి, రామాంజి, పెద్దరాయుడు, మహేంద్ర, నాగేంద్ర, అనిల్, లాలు, చిన్న రాయుడు, మహ్మద్, మధు పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు**లోని సోమప్ప సర్కిల్‌లో నిరసన చేపట్టారు. సిఐటియు డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు గోవిందు, రాముడు, ఎఐటియుసి తాలూకా కార్యదర్శి కె.తిమ్మ గురుడు, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు రాజు, నాయకులు యు.రమేష్, కె.ఇస్మాయిల్, బి.కేశన్న, టి.భీమన్న, గోరు బాష, బి.మునీంద్ర, బి.గోపాల్, ఉరుకుందు, బసవరాజు, మారేష్, గిడ్డయ్య, నబి, ఎం.అబ్దుల్లా, బి.రంగన్న పాల్గొన్నారు.



ఆదోని : భీమాస్ కూడలిలో నిరసన తెలుపుతున్న నాయకులు



దేవనకొండ



ఎమ్మిగనూరు

చిత్తశుద్ధి చాటుకోవాలి

- ఎమ్మెల్యేపై తిక్కారెడ్డి వ్యంగ్యాస్త్రాలు

ప్రజాశక్తి - ఆదోని

మైక్ చేత పట్టి మాట్లాడినంత మాత్రాన ఆదోని జిల్లా రాదని, చిత్తశుద్ధి చాటుకోవాలని ఎమ్మెల్యే పార్థసారథిపై టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఆదోని జిల్లా సాధన కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని భీమాస్ కూడలిలో కొనసాగుతున్న దీక్షలు బుధవారం 10వ రోజుకు చేరాయి. ఫర్టిలైజర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉద్యోగులు దీక్షలో కూర్చున్నారు. దీక్ష శిబిరానికి టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ మీనాక్షి నాయుడు, టిడిపి ఆలూరు ఇన్‌ఛార్జీ వైకుంఠం జ్యోతి, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా తిక్కారెడ్డి మాట్లాడారు. శిబిరానికి మద్దతు అంటూ మైక్ అందుకొని మాటలు చెప్పి ఎమ్మెల్యే పార్థసారథి హైదరాబాద్‌కు వెళ్లారన్నారు. మాట్లాడినంత మాత్రాన జిల్లా రాదని, చిత్తశుద్ధితో పనిచేసినప్పుడే సాధ్యమని గ్రహించాలని తెలిపారు. వైసిపి హయాంలో ఆదోని జిల్లా అయ్యే అవకాశం ఉన్నప్పటికీ అప్పటి ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి నిద్రలో ఉండి ప్రస్తుతం అనుకూలమంటూ మీసాలు దువ్వడం వరకే పరిమితమయ్యారని విమర్శించారు. పార్టీలకతీతంగా.. జెండాలు పక్కనపెట్టి జిల్లా సాధనే లక్ష్యంగా ఉద్యమిస్తేనే జిల్లా సాధ్యమవుతుందని తెలిపారు. వంద మంది దాకా కలిసి వస్తే టిడిపి అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసేలా అపాయింట్‌మెంట్ ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. శిబిరం నుంచి వెళ్తున్న తిక్కారెడ్డికి రోడ్డులో విద్యార్థుల నుంచి నిరసన తెగ తగిలింది. ఆదోని జిల్లా ఏర్పాటుకు మద్దతు ఇవ్వాలని పిడిఎస్‌ఒ రాష్ట్ర కార్యదర్శి తిరుమలేష్, విద్యార్థినులు నిలదీశారు. జిల్లా ఏర్పాటుకు తాను అనుకూలమని తిక్కారెడ్డి స్పష్టం చేశారు. టిడిపి కౌతాళం మండల నాయకుడు చెన్న బసప్ప మద్దతు తెలిపారు. సాధన కమిటీ సభ్యులు న్యాయవాది లలిత, రఘురామయ్య, దస్తగిరి నాయుడు, అశోక్ నంద రెడ్డి, టిడిపి నాయకులు రామస్వామి, జిందే శంకర్, నాగరాజ్, లక్ష్మీనారాయణ, మాజీ కౌన్సిలర్ అంజి, గణేకల్ విరుపాక్షి, అల్తాఫ్ ఉన్నారు.



దీక్ష శిబిరంలో మాట్లాడుతున్న తిక్కారెడ్డి

సమానంగా చూడాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి - దేవనకొండ

లింగ వివక్షత చూపకుండా బాలురతోపాటు బాలికలను కూడా సమానంగా చూడాలని ఎంపిడిఒ జ్యోతి, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ మల్లెపల్లి రంగడు, టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్ తెలిపారు. బుధవారం దేవనకొండలో లింగ వివక్షపై ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ ఆవరణలో మానవహారం నిర్వహించారు. డిప్యూటీ ఎంపిడిఒ గోపాల్, వెలుగు ఎపిఎం మాదుల లక్ష్మి, టిడిపి మండల నాయకులు ఉచ్చీరప్ప, రాజశేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

ఒకే పంటపై ఆధారపడకూడదు : ఎఒ

ప్రజాశక్తి - చిప్పగిరి

పంటల్లో అధిక దిగుబడి సాధించాలంటే ఒకే పంటపై ఆధారపడకూడదని ఎఒ శ్రీరామ్ ప్రవీణ్ సూచించారు. బుధవారం చిప్పగిరి రైతు సేవా కేంద్రంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు 'రైతన్న మీకోసం' గోడపత్రికను టిడిపి నాయకులు కొండ రామాంజనేయులు, వ్యవసాయ అధికారులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడారు. రైతులందరికీ వ్యవసాయ పెట్టుబడి కింద ప్రభుత్వం ఆర్థిక చేయూతను అందిస్తోందని తెలిపారు. రైతులందరూ 'రైతన్న మీకోసం' యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని ప్రభుత్వం అందించే పథకాలపై తెలుసుకోవాలని అన్నారు. ఎఇఒ రమాదేవి పాల్గొన్నారు.



గోడపత్రికను విడుదల చేస్తున్న నాయకులు, వ్యవసాయ అధికారులు

కుంట నీటిపై అపోహలు వద్దు

- దీర్ఘకాలం నిల్వతో రంగు మారిన నీరు
- డిప్యూటీ ఎంపిడిఒ అనంతశయన

ప్రజాశక్తి - గోనెగండ్ల

మండలంలోని కులుమాల గ్రామంలో నీటి కుంటలో నీరు నల్లగా మారడంపై ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని డిప్యూటీ ఎంపిడిఒ అనంతశయన, పంచాయతీ కార్యదర్శి రామదాసు తెలిపారు. బుధవారం వారు కులుమాల గ్రామంలోని కుంటను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడారు. సర్పంచి బుడ్డన్న, గ్రామస్తులకు వాస్తవాలు వివరించామని తెలిపారు. సుమారు 8 నుంచి 9 నెలల క్రితం చుట్టుపక్కల బోర్లలో నీరు రీఛార్జి కావడంతో పాటు గ్రామంలోని పశువులు, మూగజీవాలకు తాగడానికి, ఇతర అవసరాల రీత్యా ఎల్ఎల్‌సి నుంచి కులుమాల కుంటలోకి నీటిని నింపినట్లు తెలిపారు. వరుసగా మంచి వర్షాలు కురవడంతో కుంటలోని నీరు ఆవిరి కాకుండా అలాగే నిలిచిపోయిందని చెప్పారు. దీర్ఘకాలంగా కుంటలో నీరు నిల్వ ఉండడంతో రంగు మారినట్లు వివరించారు. దీనిపై కొంతమంది గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేయడంతో గత కొద్ది రోజుల క్రితం కుంట చుట్టుపక్కల గ్రామంలోకి సరఫరా చేసే తాగునీటిని బోర్ల నుంచి, కుంట నీటిని బాటిళ్లలో విడివిడిగా సేకరించి పరీక్షల నిమిత్తమై ల్యాబ్‌కు పంపామన్నారు. వాటి ఫలితాలు తమకు అందాయని, కుంట పరిసరాల్లో బోర్ల నుంచి గ్రామంలోకి పంపిణీ చేసే తాగునీటిలో ఎటువంటి దుష్పరిణామాలు లేవని నివేదికలు వచ్చినందున నిరభ్యంతరంగా గ్రామస్తులు నీటిని తాగవచ్చన్నారు. అలాగే కుంట నీటిలో కూడా ఎలాంటి విష పదార్థాలు కలిపినట్లు తేలలేదని, ఆ నీరు తాగడానికి సురక్షితం కాదని తెలిపారు. త్వరలోనే కుంటలోని నీటిని బయటికి పంపి ఎల్ఎల్‌సి ద్వారా మళ్లీ తాజాగా నీటిని నింపేలా చర్యలు చేపడతామన్నారు.



కుంట వద్ద ఉన్న అధికారులు

'కూటమి'లో రైతుకు చేయూత


- టిడిపి మంత్రాలయం ఇన్‌ఛార్జీ రాఘవేంద్ర రెడ్డి

ప్రజాశక్తి - కౌతాళం

రాష్ట్రంలో రైతులను రాజు చేయాలని సంకల్పంతో కూటమి ప్రభుత్వం పని చేస్తోందని టిడిపి ఇన్‌ఛార్జీ ఎన్.రాఘవేంద్ర రెడ్డి, మండల అధ్యక్షులు సురేష్ నాయుడు తెలిపారు. బుధవారం మండలంలోని బదినేహాల్ గ్రామంలో 'రైతన్న మీకోసం', 'అన్నదాత సుఖీభవ' నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వ్యవసాయ రంగంలో రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం ఎన్నో పథకాలను అందిస్తోందన్నారు. రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని ముందుకు తీసుకెళ్లాలని కోరారు.

పత్తి రైతులకు న్యాయం చేయాలి : రైతుసంఘం

పత్తి రైతులకు సిసిఐ ద్వారా న్యాయం జరగడం లేదని రైతు సంఘం మండల కన్వీనర్ ఈరన్న రాఘవేంద్ర రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. రైతులకు న్యాయం జరిగేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు. స్లాట్ బుకింగ్ సమస్య తీవ్రంగా ఉందన్నారు. రైతులు పంటను ప్రయివేట్ వ్యక్తులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి నెలకొందని తెలిపారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం చేయాలని కోరారు. తుంగభద్ర బోర్డు ప్రాజెక్టు ఛైర్మన్ టిప్పు సుల్తాన్, సొసైటీ అధ్యక్షులు వెంకటపతిరాజు, బోయ మారెప్ప, సీనియర్ నాయకులు అడివప్ప గౌడ్, వీరేష్, రాజానందు, నరసింహ, షబ్బీర్, ఈరన్న, రామలింగ, కరిబసప్ప గౌడ్, నవీన్ గౌడ్, మాణిక్ బాషా, హుస్సేన్, జనసేన రామాంజి, బిజెపి నాయకులు విజయ్ కుమార్, వెంకన్న, ఎఒ శేషాద్రి పాల్గొన్నారు. అలాగే కౌతాళంలో 'రైతన్న మీకోసం' నిర్వహించారు. టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కా రెడ్డి తనయుడు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు దివాకర్ రెడ్డి మాట్లాడారు. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు రైతులకు రాయితీతో కూడిన డ్రోన్లు, వ్యవసాయ యంత్రాలు, పరికరాలు అందించినట్లు తెలిపారు. జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కొట్రేష్ గౌడ్, కుంభాలనూరు సర్పంచి వీరేష్, ఉరుకుంద సర్పంచి రవి, దుమ్మాలదిన్నె సర్పంచి రమేష్ గౌడ్, ఎరిగేరి మాజీ సర్పంచి శేఖర్, కామవరం మాజీ సర్పంచి రంగస్వామి, ఉరుకుంద మాజీ ఎంపిటిసి కురుగోడప్ప, సులేకేరి మరి స్వామి, టిడిపి సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం రాజు, అలీ సాబ్, బిజెపి నాయకులు నబి, రామచంద్ర, రాజబాబు, నీలప్ప, మంజునాథ, రహిమాన్, సిద్ధు, శివప్ప గౌడ్, లక్ష్మయ్య, సోమన్న, నరసింహ, కోడిగుడ్ల రామాంజి, రఘురాం, ఎఒ మహ్మద్ పాల్గొన్నారు. **నందవరం** మండలం పూలచింత గ్రామంలో 'రైతన్న మీకోసం' నిర్వహించారు. వ్యవసాయ 'పంచసూత్రాల' అమలు ద్వారా కలిగే లాభాలను ప్రజలకు వివరించారు. పూలచింత బండేగురుస్వామి, టిడిపి నాయకులు భాస్కర్ల చంద్రశేఖర్, టిడిపి మండల కన్వీనర్ ఖాసీం వలీ, సొసైటీ బ్యాంకు ఛైర్మన్ గోపాల్, టిడిపి నాయకులు షరీఫ్, సత్తిరెడ్డి, నల్లంగి మల్లికార్జున పాల్గొన్నారు.



నందవరంలో



కౌతాళం : పత్రాలను అందజేస్తున్న రాఘవేంద్రరెడ్డి, దివాకర్ నాయుడు, నాయకులు

రాజ్యాంగాన్ని గౌరవిద్దాం : జెసి

ప్రజాశక్తి - ఆదోని

భారత రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటూనే ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని గౌరవించాలని జెసి నూరుల్ కమర్ తెలిపారు. బుధవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా భారతరత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల నివాళులర్పించారు. అధికారులకు రాజ్యాంగ దినోత్సవ ప్రాధాన్యత, రాజ్యాంగం అందించే ప్రజాస్వామ్య హక్కులు, బాధ్యతలు వివరించారు. అనంతరం అందరితో కలిసి భారత రాజ్యాంగ పీఠికను చదివించి ప్రతిజ్ఞ చేయించారు. జెసి మాట్లాడుతూ... రాజ్యాంగం దేశ ప్రజలకు సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం, సౌభ్రాతృత్వం అనే విలువలను అందించిందని తెలిపారు. సబ్ కలెక్టర్ (ఇన్‌ఛార్జ్) కొండయ్య, కార్యాలయపు పరిపాలన అధికారి వసుంధర, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు** మండలంలోని మాచుమాన్ దొడ్డి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. అంబేద్కర్, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి, ఆర్థిక శాఖ మంత్రి, పరిశ్రమల శాఖ మంత్రి, హోంమంత్రి, ఎంపీ వేషధారణలో ఉన్న విద్యార్థులను, టీచర్లను ప్రధానోపాధ్యాయులు శాంతి రాజు అభినందించారు. అలాగే పట్టణంలోని సమతా సైనిక దళ్ కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమతా సైనిక దళ్ అధ్యక్షులు సి.రంగయ్య, సీనియర్ నాయకులు రాజోలప్ప, నాగప్ప, రాయలసీమ నాయకులు పరమేష్, గోవిందు, వెంకటేష్‌లు ప్రతిజ్ఞ చేశారు. అలాగే కెవిపిఎస్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కెవిపిఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిన్నప్ప, ఎస్.తిమ్మన్న, చర్మ కళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి సుమాల ఆంథోని, కాటికాపరుల సంఘం నాయకులు కలుగొట్ల రంగన్న, గుడికల్ ఆనంద్, ఎస్ఎఫ్ఐ మండల ప్రధాన కార్యదర్శి రాములు, కెవిపిఎస్ నాయకులు దేవ పుత్ర, జయరాజు, రాముడు, దానియేలు, గంగన్న, మనోహర్ పాల్గొన్నారు. **ఆస్పరి** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ గీతావాణి ఆధ్వర్యంలో బిఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపిపి సుంకర ఉమాదేవి, జడ్‌పిటిసి దొరబాబు, బిజెపి ఆలూరు ఇన్‌ఛార్జీ వెంకట రాముడు, సర్పంచి మూలింటి రాధమ్మ, ఉప సర్పంచి వెంకటేశ్వరమ్మ, రాఘవేంద్ర, రామాంజనేయులు, కృష్ణ, అరవింద్, అలీ బాష, ఎపిఎం జనార్ధన్, పంచాయతీ కార్యదర్శి విజయ రాజు పాల్గొన్నారు. **హోళగుంద**లోని సీజనల్ హాస్టల్‌లో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ వ్యవస్థాపకులు సిహెచ్.నాగరాజు ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీజనల్ హాస్టల్ ఉపాధ్యాయులు దుర్గయ్య, షోయబ్ పాల్గొన్నారు. **గోనెగండ్ల** ఎంపిడిఒ కార్యాలయ సమావేశ భవనంలో ఎంపిడిఒ మణిమంజరి ఆధ్వర్యంలో అంబేద్కర్, గాంధీ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం డ్వాక్రా మహిళలు, విఒఎలకు థీమ్-5 'క్లీన్ అండ్ గ్రీన్', లింగ వివక్ష రూపుమాపాల'ని అవగాహన కల్పించారు. డిప్యూటీ ఎంపిడిఒ అనంతశయన, వెలుగు ఎపిఎం హేమలత పాల్గొన్నారు. **మంత్రాలయం**లో జై భీమ్ ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి గర్జీ హనుమన్న ఆధ్వర్యంలో ఆర్‌టిసి బస్టాండ్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆదోని డివిజన్ ఉపాధ్యక్షులు సంగటి యోహాను, మండల అధ్యక్షులు గాడిమోడి నరసింహులు, నియోజకవర్గ నాయకులు నాగేంద్ర, నరసింహులు, రాజు, దానియేలు, ప్రసాద్, పెద్ద తిక్కయ్య పాల్గొన్నారు. **హాలహర్వి** మండలం బాపురం గ్రామంలో శ్రీరామ దేవాలయంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ యూత్, పచ్చారపల్లి భగత్ సింగ్ యూత్ అశోక్ కుమార్, తిప్పన్న, శ్రీరామ్, జనార్ధన, శివ కూమార్, శరబన్న పాల్గొన్నారు.

ఆలూరు : నేటి సమాజంలో విద్యార్థులు రాజ్యాంగంపై అవగాహన కలిగి ఉండాలని రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (స్వామి వివేకానంద ఓల్డ్ స్టూడెంట్ అసోసియేషన్) సీనియర్ నాయకులు ఈరన్న, అధ్యక్షులు తిమ్మప్ప తెలిపారు. ఆలూరు జూనియర్ కళాశాలలో విద్యార్థులకు క్విజ్ పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ సెక్రటరీ రంగముని, నాయకులు నర్సిరెడ్డి, నాగప్ప, ఎస్‌బిఐ నరసింహులు, లెక్చరర్ పాండురంగ, సంజప్ప, ఎస్‌టియు నాయకులు నాగరాజు పాల్గొన్నారు.



ఆదోనిలో రాజ్యాంగం సందేశాన్ని చదువుతున్న జెసి



ఆలూరులో బహుమతులు అందజేస్తున్న సభ్యులు

మహారాజశ్రీ గౌరవనీయులైన 2వ అదనపు జిల్లా జడ్జి కోర్టు, ఆదోని
E.P. No.55 of 2023 in A.A. No.57/2020

Between:-
M/S Shriram Transport Finance Co. limited., Rep. by its GPA Holder Sri. G Murali.
…Decree Holder
Versus
Jdr No.1: Golla Nagaraju S/o Hanumanthu, H NO:4/210, Siraladoddi Village, Yemmiganur Mandal, Kurnool District A.P.
Jdr No.2: Boya Peddaiah S/o Narasappa, H No:135, Kadimetla Village, Yemmiganur Mandal, Kurnool District A.P.
…Judgment Debtors

2వ ప్రతివాదికి ఆర్డర్ 21 రూల్ 37 సి.పి.సి.నోటీసు:

పై నంబర్ అమలు అర్జీ (E.P.) లో వాది Dhr. అయిన శ్రీరామ్ ట్రాన్స్‌ఫర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారు 1, 2 వ ప్రతివాదులైన (JDr.1 & 2) మీ పైనా ఆర్బిట్రేషన్ అవార్డును పొంది అవార్డు అమలు చేయమని కోరుతూ అమలు అర్జీ (E.P.) దాఖలు చేసి ఉన్నారు. పై అమలు అర్జీ నందు కోర్టువారు మీకు మీరున్న అడ్రసుకు order 21, Rule 37, నోటీసులు ఎన్నిసార్లు పంపించిన ఉద్దేశపూర్వకంగా తీసుకోకుండా తిప్పి వెనుకకు పంపుతూ ఉన్నారు. కావునా పై అమలు అర్జీ నందు మీకు ఏమైనా ఆక్షేపనలు వున్న ఎడల పై కోర్ట్ వారి యెదుట.

28.11.2025 వ తేదీన ఉదయం 10:30 గంటలకు ఆదోని కోర్టు నందు హాజరై మీ ఆక్షేపనలు తెలుపుకోవలెను. లేని యెడల పై అమలు అర్జీ మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 28.11.2025

Sri. P Rajendra Prasad
Sri. G Uday Kumar Yadav
Dhr తరపు న్యాయవాదులు, ఆదోని

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT KURNOOL

ARC/KNL No 27/2025

Between :-
M/s Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd. KURNOOL, Rep. by its Manager/Foreman ......Disputant
Vs
Mr.E.Sreenivasulu & Others ......Opponents

NOTICE TO OPPONENTS TO 1 TO 4

1) Mr.E.Sreenivasulu S/o E. Sunkanna aged 50 years, Working as a SG Teacher,M.P.P School Cherlokothuru (v) Banaganapalli(m)Nandyal(Dist)ResidenceAddress HNo28/85/G3 ViswaNagar Nandyal(town) Nandyal (Dist)
2) G. Hassan S/o G.Anki Reddy aged 52 years, working as a School Assistant Z.P.H.School Harivaram (v) Uyyalawada(m) Nandyal Dist Residing Address H.no.4-34,Near Post Office Bijanavemula (v) Koil kuntla(Md) Nandyal (Dist).
3)G.Mohan Reddy S/o G.Vengal Reddy aged 49 years, working as a S.G Teacher M.P.P School, Revanur (vil) Koilkuntla (mdl) Nandyal Residence Address Dist Hno 10-607/1 Gandhinagar Koilkuntla (vil&mdl) Nandyal Dist
4) GD.Mahaboob Basha S/o GD.Nadipi Husseni aged 42 years, working as a (Junior Line Man) APSPDCL Sanjamala (vil&mdl) Nandyal Residence Address Dist Hno 103/3 Korumani Palle (vil&mdl) Kolimi Gundla (mdl) Nandyal Dist ...OPPONENTS

Whereas the above named disputant has instituted a claim for recovery of Rs. **2,11,027/-** against you are hereby summoned/notice to appear in this Hon'ble court of Deputy Registrar of Chits in person on the 02 th day of Dec 2025 at O/o. District Registrar, Registration & Stamps dept, Abbas Nagar, Kurnool at 11:00 AM to answer the afore said claim and you are directed to Produce on that day all the documents upon which you intend to rely in support of your defense.

Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

Give under my hand and seal of the Court on this the **02th day Dec 2025.**

Deputy Registrar of Chits, Kurnool

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT KURNOOL

ARC/KNL No. 25/2025

Between:
M/s Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd, KURNOOL, Rep. by its Manager/Foreman ....Disputant
Vs
Mr.E.Sreenivasulu & Others ....Opponents

NOTICE TO OPPONENTS TOO 1 TO 5

1) Mr.E.Sreenivasulu S/o E,Sunkanna aged 50 years, Working as a SG Teacher, M.P.P SchoolCherlokothuru(v) Banaganapalli(m)Nandyal(Dist)ResidenceAddress HNo28/85/G3 ViswaNagar Nandyal(town) Nandyal (Dist)
2) G.Hassan S/o G.Anki Reddy aged 52 years, working as a School Assistant Z.P.H.School Harivaram (v) Uyyalawada(m) Nandyal Dist Residing Address H.no.4-34,Near Post Office Bijanavemula (v) Koil kuntla(Md) Nandyal (Dist).
3) E. Saibabagoud S/o E. Ramudu aged 41 years, Working as a Watchman of A.P.S.P.D.C.L Banaganapalli Sub Station, Nandyal Dist Residence Address Hno 40-247, Bangarupeta Kurnool(Town), Kurnool (Dist).
4) S.Shashavali S/o.S.Musa, aged 51 years, working as a Senior Assistant Executive Engineer ,SRBC Division Banaganapalli Nandyal (Dist). Residence Address H.no: 28/1052-157-D Devanagar, Nandya (Town) Nandyal (Dist).
5) E. Jyothi W/o E. Sreenivasulu Aged 41 Years Residence Address Hno 28/85/G3 ViswaNagar Nandyal(town) Nandyal (Dist) ....OPPONENTS

Whereas the above named disputant has instituted a claim for recovery of Rs. **5,41,800/-** against you are hereby summoned/notice to appear in this Hon'ble court of Deputy Registrar of Chits in person on the 02 th day of Dec 2025 at O/o. District Registrar, Registration & Stamps dept, Abbas Nagar, Kurnool at 11:00 AM to answer the afore said claim and you are directed to Produce on that day all the documents upon which you intend to rely in support of your defense.

Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

Give under my hand and seal of the Court on this the **02th day Dec 2025.**

Deputy Registrar of Chits, Kurnool

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT KURNOOL

ARC/KNL No. 24/2025

Between:
M/s Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd, KURNOOL, Rep. by its Manager/Foreman ....Disputant
Vs
Mr. D.Ramaiha & Others ....Opponents

NOTICE TO OPPONENTS TOO 1 TO 6

1) D.Ramaiah S/o D.Ramanaiah aged 57 years, Working as a SG Teacher, A.A.U.P School, Prasksh Nagar, Kurnool (town) Kurnool (dist) Residence HNo:29/178/46, SBI Colony, Near park road Nandyal (Town) Nandyal (Dist)
2) Siddam Reddy Gangadhar S/o Chinna Gangi Reddy, aged 56 years, Working as a SG Teacher, S.R.K.V.Adied Primery School Sanjeev Nagar, Nandyal SBI Colny Nandyal (Town) Nandyal (Dist), D.No.29-178-29-2R-B1
3) Karanam Thirumala Rao, S/o K.Srinivasa Rao,, aged 56 years Working as aHead Master, S.R.K.V.Adied High School Sanjeev Nagar, Nandyal Residence HNo;28/759-M1-A,NGOS Colony Nandyal (town) Nandyal (Dist)/
4) Nerlapalli Sree Rami Reddy S/o.N.Sanjeev Reddy, aged 55 Years Working as a A.A.U.P, School, Addipuram, (Village), Mahandi (Mandal), Nandyal (Dist). Residence H.No;178-29-1A, SBIColony, Near Ramalayam Temple, Nandyal (town) Nandyal (Dist)
5) Mr.Chinthala Cheruvu Raja Reddy S/o.C.Anthaiah Reddy, aged 61 years Working as a SG. Teacher, R.C.M Ele School Maseed Puram(v).Mahanadi (Md), Nandyal (Dist). Residing FlatNO.204, A-Block, BK Singh towers, SBI Colony, Nandyal (Town)Nandyal (Dist)
6) Kalyani w/o.D.Ranaiah, aged 47 Years, Residence HNo:29/178/46, SBI Colony, Near park road Nandyal (Town) Nandyal (Dist) ....OPPONENTS

Whereas the above named disputant has instituted a claim for recovery of Rs. **9,60,266/-** against you are hereby summoned/notice to appear in this Hon'ble court of Deputy Registrar of Chits in person on the 02 th day of Dec 2025 at O/o. District Registrar, Registration & Stamps dept, Abbas Nagar, Kurnool at 11:00 AM to answer the afore said claim and you are directed to Produce on that day all the documents upon which you intend to rely in support of your defense.

Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

Give under my hand and seal of the Court on this the **02th day Dec 2025.**

Deputy Registrar of Chits, Kurnool

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT KURNOOL

ARC/KNL No 26/2025

Between :-
M/s Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd. KURNOOL, Rep. by its Manager/Foreman ......Disputant
Vs
Mr.S.Prabhudasu & Others ....Opponents

NOTICE TO OPPONENTS TO 1 TO 7

1) S.Prabhudasu S/o S.Rathnam, aged 41 years, Working as a SG Teacher, M.P.P School, Sakunala(v) Orvkal (m) Kurnool, Residence Address HNo64-42-E1 Lakshman Singh Tagur Colony Behind Munsif Court Kurnool (town) Kurnool (dist)
2) G.Raghavendra S/o G.Gnanappa, aged 48 years, Working as a Record Assistant Govt. High School, Pattikonda, Kurnool(Dist) Residence Address Plot;no.58 Adithya Nagar UlchalaRoad Kurnool (town) Kurnool (dist)
3) G.Vijaya Kumar S/o.G.Venkateswarlu aged 34 years, Working as a Senior Leeburer (EEE)Govt Polytechnie College, Rayachoty.Anamaya (Dist) Residing H.No 52/37-3-A-3 Kothapeta Ramapuram Rayachoty, Anamayya(Dist)
4) K.Sreenivasulu S/o.K.ChinnaMadanna, aged 57 years, Working as a L.F.L HM.mp.p. School Vandagal (p) Kosige(m) Kurnool Dist Residing H No;50-771-AN2, Devanagar, Kurnool(Dist)
5) S.Veeramma W/o S.Rathnam, aged 63 years, Residence Address HNo64-42-E1 Lakshman Singh Tagur Colony Behind Munsif Court Kurnool (town) Kurnool (dist)
6) S.Bhagya Raju S/o.S.J.C.Satya aged 38 years, Working as a Senior Assistant Deputy Director of Animal Husbandry Frozen Semen Bull Station Nandyal (Dist) Residing Address HNo;-49-50A/221Sreeram Nagar C-Camp, Kurnool
7) A.Prasad S/oA.Pedda Pullanna, aged 57 years, Working as a L.F.L Head Master M.p.p.School Sajjala Gudem (p)Kosigi (m) Kurnool (Dist) Residence Address HNo45-24-2-E Ashok Nagar Kurnool (town) Kurnool (dist) ...OPPONENTS

Whereas the above named disputant has instituted a claim for recovery of Rs. **6,98,297/-** against you are hereby summoned/notice to appear in this Hon'ble court of Deputy Registrar of Chits in person on the 02 th day of Dec 2025 at O/o. District Registrar, Registration & Stamps dept, Abbas Nagar, Kurnool at 11:00 AM to answer the afore said claim and you are directed to Produce on that day all the documents upon which you intend to rely in support of your defense.

Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

Give under my hand and seal of the Court on this the **02th day Dec 2025.**

Deputy Registrar of Chits, Kurnool

వికలాంగులకు పెద్దపీట

- 6న అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవ వేడుకలు - ఎమ్మెల్యే బీవీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం వికలాంగులకు పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయ నాగేశ్వర రెడ్డి తెలిపారు. బుధవారం ఎమ్మెల్యే బీవీ.జయ నాగేశ్వర రెడ్డితో కలిసి వికలాంగ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బీసీ.సోమన్న, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు డిసెంబర్ 6న నిర్వహించే 66వ అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవ వేడుకల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సోమన్న, శ్రీనివాసులు మాట్లాడారు. వికలాంగుల హక్కుల చట్టాన్ని పటిష్టంగా అమలుచేయాలని, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో వికలాంగుల వెళ్లే విధంగా ర్యాంపులు, వీల్ ఛైర్లు ఏర్పాటు చేయాలని కోరారు. నందవరం, గోనెగండ్ల, ఎమ్మిగనూరు మండల కేంద్రాల్లో సంక్షేమ కార్యాలయాల ఏర్పాటుకు స్థలాలు చూపించి భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. 18 ఏళ్లు నిండిన వికలాంగులకు మోటార్ వాహనాలు ఇవ్వాలని కోరారు. గోనెగండ్ల మండల అధ్యక్షులు సుంకన్న, నందవరం మండల నాయకులు దేవేంద్ర, ఆంజనేయ, పాండు, రంగన్న, తిక్కయ్య పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బీవీ, సోమన్న, శ్రీనివాసులు



రైతులకు శిక్షణ ఇస్తున్న వ్యవసాయ శాఖాధికారులు

సస్యరక్షణ చర్యలు చేపట్టండి

- వ్యవసాయ అధికారులు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

మిరప పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఉద్యానవన శాఖాధికారి రఘువరన్, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త మౌనిక తెలిపారు. బుధవారం మండలంలోని పెద్ద హరివాణం గ్రామంలో మిరప పంటలో వివిధ రకాల వైరస్‌లు, తెగుళ్లు, వాటి సమగ్ర సస్య రక్షణ గురించి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రైతు సేవా కేంద్రం సహాయకులు సాంబశివ, నాయక్, ప్రకృతి వ్యవసాయం నారాయణ పాల్గొన్నారు.

అంగన్వాడీ టీచర్‌కు అస్వస్థత

ప్రజాశక్తి - ఆదోని

మండలంలోని నాగలాపురం గ్రామంలో విధులు నిర్వర్తించి ఇటీవలే చర్యలకు గురైన అంగన్వాడీ టీచర్ పుష్పవతి అస్వస్థతకు గురై ప్రభుత్వాస్పత్రిలో చేరారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించారని అంగన్వాడీ టీచర్‌ను, ఆయాను కలెక్టర్ ఇటీవలే విధుల నుంచి తొలగించారు. చిన్న తప్పునకు తొలగించడం సమంజసం కాదంటూ మనోవేదనకు గురైన అంగన్వాడీ టీచర్ పుష్పావతి బుధవారం అస్వస్థతకు గురయ్యారు. పరిస్థితి విషమంగా ఉండడంతో కుటుంబ సభ్యులు ఆమెను అంబులెన్స్‌లో ఆదోని ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న అంగన్వాడీ యూనియన్ నాయకులు వరలక్ష్మి, సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులు రామాంజనేయులు, వీరారెడ్డి ఆస్పత్రికి చేరుకొని ఆమె ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. టీచర్, ఆయాను వెంటనే విధుల్లో తీసుకోవాలని కోరారు.



ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటున్న నాయకులు

బైక్‌లకు వేలం

ప్రజాశక్తి - ఆదోని

సారా, మద్యం రవాణాలో పట్టుబడిన బైక్‌లకు వేలం నిర్వహించి వచ్చిన మొత్తాన్ని ప్రభుత్వ ఖజానాకు జమ చేశామని ప్రొహిబిషన్, ఎక్సైజ్ సిఐ సైదుల్ తెలిపారు. బుధవారం స్టేషన్ ఆవరణలో వేలం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎఇఎస్ రామకృష్ణారెడ్డి పర్యవేక్షణలో వేలం ప్రక్రియ సాగిందన్నారు. ఆదోని స్టేషన్‌లో అక్రమ మద్యం కేసుల్లో పట్టుబడిన 12 ద్విచక్ర వాహనాలకు వేలం నిర్వహించినట్లు తెలిపారు. అందులో 9 వాహనాలు బహిరంగ వేలంలో ఆర్‌టిఒ నిర్ణయించిన ధర రూ.24 వేలకు గాను రూ.40 వేలకు వాహనాలు అమ్ముడుపోయాయన్నారు. వాటికి జిఎస్‌టి రూ.7,200 కలిపి మొత్తం రూ.47,200 ప్రభుత్వ ఖజానాకు జమ చేశామని తెలిపారు.



వేలం నిర్వహిస్తున్న ఎక్సైజ్ సిఐ సైదుల్

పాఠశాలలో 'మాక్ అసెంబ్లీ'



అసెంబ్లీ తరహాలో సమావేశం నిర్వహిస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి - ఆదోని

రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో మాక్ అసెంబ్లీ కార్యక్రమం నిర్వహించామని ఆర్‌ఆర్ లేబర్ కాలనీ మున్సిపల్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రవి తెలిపారు. బుధవారం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు ముఖ్యమంత్రి, స్పీకర్, ప్రతిపక్ష నాయకులు, మంత్రుల శాఖలు కేటాయించి మాక్ అసెంబ్లీ నిర్వహించారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు జి.వీరచంద్ర యాదవ్, నిర్మల, హనుమంతు మాట్లాడుతూ... మాక్ అసెంబ్లీ ద్వారా రాజ్యాంగం, రాజ్యాంగం వల్ల పొందుతున్న సౌకర్యాల గురించి వివరించారు. ఉపాధ్యాయులు గిడ్డా రెడ్డి, శ్రీనివాసులు, బ్రహ్మానంద రెడ్డి, చక్రపాణి, శ్రీరాములు, మధుసూదన్, రామకృష్ణ, శివ, రామాంజి, భార్గవి పాల్గొన్నారు.

జిల్లా స్వర్ణోత్సవ మహాసభలను జయప్రదం చేయండి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రంగప్ప

ప్రజాశక్తి-ఆలూరు

ఆలూరులో డిసెంబర్ 4, 5వ తేదీల్లో నిర్వహించే ఎస్ఎఫ్ఐ జిల్లా 50వ స్వర్ణోత్సవ మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రంగప్ప కోరారు. బుధవారం ఆలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా రంగప్ప, ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు మైనా మాట్లాడారు. జిల్లా విద్యార్థి ఉద్యమంలో విద్యార్థుల సమస్యల పరిష్కార వేగుచుక్కగా ఉన్న ఎస్ఎఫ్ఐ 49 మహాసభలను పూర్తిచేసుకుని 50వ మహాసభలకు ఆలూరు పట్టణ కేంద్రంలో సిద్ధమవుతోందన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ సహాయ కార్యదర్శి గోవర్ధన్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఉమేష్, మండల నాయకులు మురళీ, హనుమంతు, యశ్వంత్, ఖాజా, మంజునాథ, మహేష్ పాల్గొన్నారు.



గోడపత్రికలను విడుదల చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

బాధితునికి సెల్‌ఫోన్ అప్పగింత



బాధితునికి సెల్‌ఫోన్ అందిస్తున్న పోలీసులు

ప్రజాశక్తి - మంత్రాలయం

మండలంలోని మాలపల్లి, మాధవరం గ్రామాల రహదారిలో పడిపోయిన సెల్‌ఫోన్‌ను బాధితునికి అప్పగించినట్లు మాధవరం ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు. బుధవారం బాధితుడు మాధవరం గ్రామానికి చెందిన వాకిలి అశోక్‌కు పోలీసు స్టేషన్‌లో పోలీసు వీరేష్ ద్వారా అప్పగించారు. మాలపల్లి గ్రామం నుంచి, మాధవరం గ్రామం వైపు ద్విచక్ర వాహనంపై వస్తుండగా మార్గమధ్యంలో వన్ ప్లస్ సెల్‌ఫోన్ పడిపోయిందని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కర్నూలు సైబర్ క్రైమ్ ల్యాబ్ వారి సహాయంతో లొకేషన్ ట్రేస్ చేయించి పోలీసులు భాస్కర్, వీరేష్ సహాయంతో కనుగొన్నామని తెలిపారు.

సమయపాలన పాటించి సర్వేలను పూర్తి చేయండి : జడ్‌పి సిఇఒ

ప్రజాశక్తి - దేవనకొండ

పంచాయతీ కార్యదర్శులు సమయపాలన పాటించి ప్రభుత్వం ప్రవేశ పెట్టే సర్వేలను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని జడ్‌పి సిఇఒ నాసరరెడ్డి సూచించారు. బుధవారం మండలంలోని కరివేముల గ్రామాన్ని ఆయన సందర్శించి.. సచివాలయాన్ని తనిఖీ చేశారు. గ్రామంలో పారిశుధ్యం తొలగింపు, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం నిర్వహణపై పలు సూచనలు చేశారు. ఎంపిడిఒ జ్యోతి, డిప్యూటీ ఎంపిడిఒ గోపాల్ పాల్గొన్నారు.



పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడుతున్న సిఇఒ

సమస్యల పరిష్కారానికి పోరాటం

- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు

ప్రజాశక్తి - కౌతాళం

విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరంతర పోరాటం చేస్తామని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు తెలిపారు. బుధవారం కౌతాళంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో సమావేశం నిర్వహించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ మండల కమిటీని ఎన్నుకున్నారు. ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. మండల కమిటీని 14 మందితో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా విష్ణు, కార్యదర్శిగా శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా ఈరన్న, సహాయ కార్యదర్శులుగా సద్దాం, అన్వేష్, కమిటీ సభ్యులుగా 10 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



మాట్లాడుతున్న నాయకులు

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

- ఎంపిడిఒ అల్లా బకాష్, ఎపిఎం శివయ్య

ప్రజాశక్తి - చిప్పగిరి

గ్రామీణ ప్రాంతాల్లో పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలని ఎంపిడిఒ అల్లాబకాష్, వెలుగు ఎపిఎం శివయ్య తెలిపారు. బుధవారం మండల కార్యాలయంలో వెలుగు సిసిలు, విఒఎలు, గ్రామ సంఘం ఒబీసీలు, విపిఆర్‌పిలకు పరిసరాల పరిశుభ్రతపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక శిక్షణ పొందిన పంచాయతీ కార్యదర్శులతో ఒకరోజు శిక్షణ నిర్వహించారు. ముందుగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రామాల్లో విధులు నిర్వర్తించే ప్రతి అధికారీ మౌలిక సదుపాయాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గ్రామాల్లో కాలుష్య రహిత వాతావరణం కోసం మొక్కలు నాటాలని, పచ్చటి చెట్లను తొలగించకుండా చూసుకోవాలని తెలిపారు. ఇంట్లో తడి, పొడి చెత్తను వీధుల్లో వేయకుండా పంచాయతీ కార్మికులు వచ్చినప్పుడు వారికి ఇవ్వాలన్నారు. పరిపాలన అధికారి శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శులు బాలన్న, నరేంద్ర, సిసింద్రీ, జయరాం నాయక్, సుధీర్, ప్రమీల, సురేంద్ర, హరిబాబు, వెలుగు సిసిలు లక్ష్మన్న, శ్రీనివాసులు పాల్గొన్నారు.



శిక్షణలో పాల్గొన్న అధికారులు

జనసేన ఆధ్వర్యంలో ముళ్లకంప తొలగింపు

ప్రజాశక్తి - దేవనకొండ

దేవనకొండలోని శ్మశాన వాటికలో ముళ్లకంప భారీగా పెరిగిపోయింది. శ్మశాన వాటికలో ఖననం చేయడానికి గ్రామస్తులు ఇబ్బందులు పడేవారు. దీనిని దృష్టిలో పెట్టుకొని జనసేన పార్టీ నాయకులు బుధవారం తన సొంత ఖర్చులతో జెసిబితో ముళ్లకంపను తొలగించారు. జనసేన నాయకులు ఉచ్చీరప్ప, భూసాల రామాంజనేయులు, వడ్డే గోవిందు, బొడ్డు నాగరాజు, రమేష్, బాలు, బ్రహ్మానందం పాల్గొన్నారు.

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

రాజ్యాంగ దినోత్సవం సంవిధాన్ దివస్, జాతీయ న్యాయ దినోత్సవంను పురస్కరించుకొని విద్యుత్ శాఖ ఎస్ఇ ఆర్ ప్రదీప్ కుమార్, సిబ్బంది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘనంగా నివాళులర్పించి అందరూ భారత రాజ్యాంగ ప్రవేశికను చదివి ప్రతిజ్ఞ చేశారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్నికల్ వైవీ మహేశ్వర్ రెడ్డి, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్, జె. చిన్నరాఘవులు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ట్రాన్స్‌కో శివ కుమార్, ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ రాష్ట్ర ప్రెసిడెంట్, అసోసియేషన్ నాయకులు, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు

పత్తికొండ: పత్తికొండ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ కవిత రెడ్డి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సమాజంలో ప్రతి ఒక్కరు రాజ్యాంగం పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకుపోవాలన్నారు. ఎపిఒ వెంకటేశ్వర్లు, ఇసిజిలాన్‌బాష, పొదుపు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ రచయితకు ఘన నివాళులు

సి బెళగల్ : దేశ రాజ్యాంగ రచయిత డాక్టర్ బీమ్ రావ్ అంబేద్కర్ చిత్ర పటానికి ఎంపిడిఒ కార్యాలయంలో పలువురు ఘనంగా నివాళులు అర్పించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఎంపిడిఒ రాణెమ్మ, డిప్యూటీ ఎంపిడిఒ మహేశ్వరి, ఎపిఎం రామేశ్వర్, ఎపిఒ రామన్న, సూపరింటెండెంట్ శ్రీనివాసులు, వెలుగు, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఇక్కడే 1948లో దేశ దేశాలు తిరిగి 11 నెలల 18 రోజులు రాజ్యాంగాన్ని రచించిన ఘనత అంబేద్కర్‌కు దక్కిందని పలువురు కొనియాడారు. అన్నీ రంపాలను కోడికరించి నవంబర్ 26 న ప్రత్యేక స్మరణ చేసుకోవడం దేశం గర్వించదగ్గ దినోత్సవం అన్నారు.



విద్యుత్ భవన్‌లో అంబేద్కర్‌కు నివాళి అర్పిస్తున్న ఎస్ఇ ప్రదీప్‌కుమార్, తదితరులు

రాజ్యాంగాన్ని గౌరవిద్దాం: డాక్టర్ ఆదిమూలకపు సతీష్

కర్నూలు కలెక్టరేట్: కర్నూలు పట్టణంలో ఎ క్యాంప్ లోని మైపర్ ఫార్మసీ కళాశాల లో మైపర్ కళాశాల అధినేత డాక్టర్ ఆదిమూలపు సతీష్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లి అర్పించారు. ఆయన మాట్లాడుతూ 1949 నవంబర్ 26న రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని, ప్రపంచం లోకి అతి పెద్దదైన మన భారతదేశం రాజ్యాంగం, అందరికీ సమాన హక్కులు కల్పించిందన్నారు. అసమానతలు లేని సమాజం కోసం అందరం కృషి చేయాలన్నారు. మైపర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజకుమార్, భాస్కర్ ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



అంబేద్కర్‌కు నివాళి అర్పిస్తున్న డాక్టర్ సతీష్ , తదితరులు

దేశాన్ని ఒకే తాటిపై నడిపే శక్తి రాజ్యాంగం

కర్నూలు క్రైమ్ : దేశాన్ని ఒకే తాటిపై నడిపించగలిగే శక్తి భారత రాజ్యాంగం అని కర్నూలు ఎంపీపీ వాసు వెంకటేశ్వరమ్మ అన్నారు. రాజ్యాంగ దినోత్సవాన్ని కర్నూలు ఎంపీపీ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఎంపిపి మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మనదన్నారు. రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ భారత రాజ్యాంగ కర్త డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌కు ఘనంగా నివాళులర్పించారు. మండల అధికారులు స్పెషల్ ఆఫీసర్ పాల్గొన్నారు.

క్రీడల అభివృద్ధికి సహకరించండి

కేంద్ర క్రీడా శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయను కోరిన రాష్ట్ర మంత్రి టీజీ భరత్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

క్రీడల్లో కర్నూలు జిల్లాకు ప్రాధాన్యత ఇవ్వాలని కేంద్ర క్రీడా శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయను కోరినట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టిజి.భరత్ తెలిపారు. ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి కర్నూలు జిల్లాకు సంబంధించి క్రీడల అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యలపై ఆయన చర్చించారు. రాయలసీమకు ప్రధాన ప్రాంతీయ కేంద్రంగా, ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి చెందుతున్న ఆర్థిక, విద్యా కేంద్రంగా ఉన్న కర్నూలు, క్రీడా నైపుణ్య సమాహంగా మారడానికి బలమైన సామర్థ్యాన్ని కలిగి ఉందని వివరించారు. ఖేలో ఇండియా కింద కర్నూలు జిల్లాలో



స్పోర్ట్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం రూ.45.16 కోట్ల విలువైన ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని ఆయనకు వివరాలు ఇచ్చారు. ఇండోర్ స్పోర్ట్స్ హాల్స్, సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, ఫుట్‌బాల్ టర్ఫ్, స్క్వాష్ కోర్ట్ అవసరమని కేంద్ర మంత్రిని కోరారు. ఈ సౌకర్యాలు యువ ప్రతిభను పెంపొందించడమే కాకుండా, స్థానిక ఉద్యోగాలను సృష్టిస్తాయని, యువతకు బలమైన క్రీడా పర్యావరణ వ్యవస్థను నిర్మిస్తాయన్నారు. వీటన్నింటిపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించినట్లు మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. కర్నూలు జిల్లాను క్రీడల పరంగా అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు తానుకృషి చేసినట్లు చెప్పారు. జిల్లా నుండి క్రీడాకారులు రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి, అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు అన్ని విధాల సహకారం అందిస్తానని చెప్పారు.

జంక్ ఫుడ్‌తో అనారోగ్య సమస్యలు

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బొల్లవరం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లోని ఏర్పాటు చేసిన సంచార చికిత్స కార్యక్రమాన్ని జిల్లా సంచార చికిత్స కార్యక్రమ నోడల్ అధికారి డాక్టర్.రఘు పరిశీలించారు. అనంతరం ప్రాథమిక ప్రభుత్వ పాటశాలను సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిల్వచేసిన జంక్ ఫుడ్ తినడం వలన ఆరోగ్య సమస్య వచ్చే అవకాశం ఉందని తెలిపారు. హై ఫ్లోరైడ్ టూత్ పేస్ట్, నిల్వ ఉండే చిరు తిళ్ళు, శీతల పానీయాలు, రెడీమేడ్ చిప్స్, ప్యాకేజెడ్ ఆహార పదార్థాలలో అధికంగా ఫ్లోరైడ్



పోస్టర్‌ను విడుదల చేస్తున్నడాక్టర్ రఘు, తదితరులు

ఉంటుందన్నారు. ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ డాక్టర్ సుధాకర్ అవగాహన కల్పిస్తు మనం తీసుకున్న ఆహారం, నీరు కారణంగా శరీరంలో ఫ్లోరోసిస్ ప్రవేశిస్తుందని తెలిపారు. మొదట పళ్ళు ద్వారా బయటపడే ఈ వ్యాధి ఎముకలలో వ్యాపిస్తుందని ఎముకల మీద చూపే ప్రభావం ఫలితంగా శరీరంగాలు ,ముఖ్యంగా కాళ్ళు చేతులు దారుణమైన వికత రూపును తెచ్చుకుంటాయని తెలిపారు. వైద్యులు డాక్టర్ మోతిలాల్ నాయక్, హెడ్ మాస్టరు సునీల్ కుమార్, సామాజిక ఆరోగ్య అధికారి గాయత్రి,ఆరోగ్య కార్యకర్త శశికళ, మగ ఆరోగ్యకార్యకర్త హీరాలాల్, ఆశా కార్యకర్తలు మరియు ప్రోజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఈత పోటీల్లో జిల్లా క్రీడాకారుల ప్రతిభ

ప్రజాశక్తి - కర్నూలు జిల్లాపరిషత్ :

విశాఖపట్నంలో ఈ నెల 22 , 23 తేదీల్లో జరిగిన ఎపి 10వ సబ్ జూనియర్, జూనియర్ వింటర్ ఇంటర్ డిస్టిక్ ఆక్వాటిక్ ఛాంపియన్ షిప్- 2025 రాష్ట్రస్థాయి ఈత పోటీల్లో జిల్లా స్విమ్మర్స్ ప్రతిభ కనబరిచి ఒక గోల్డ్, 5 సిల్వర్, బ్రాంజ్ 5 మొత్తం 11 మెడల్స్ సాధించారు. ఇందులో గ్రూప్ 1 బాలల, బాలికల విభాగంలో ఇద్దరు క్రీడాకారులు జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించారు. గ్రూప్- 1 బాలుర విభాగంలో దేవ్ శృత్ సాయి 800 ఫ్రీ స్టైల్ లో గోల్డ్, 50,100 మీటర్స్ బ్యాక్ స్ట్రోక్, 400 ఫ్రీ స్టైల్ లో సిల్వర్, 200 మీటర్స్ ఫ్రీ స్టైల్‌లో బ్రాంజ్ మెడల్స్, బాలికల విభాగంలో పి హేమలత 100 మీటర్స్ బటర్ ఫ్లై, 200 మీటర్స్ ఇండివిజువల్ మిడ్లే లో సిల్వర్, 50, 100, 200 మీటర్స్ బ్యాక్ స్ట్రోక్‌లో బ్రాంజ్ మెడల్స్, గ్రూప్-2 బాలికల విభాగంలో కె.శృతి 200 మీటర్స్ బ్యాక్ స్ట్రోక్ లో బ్రాంజ్ మెడల్ సాధించారు. ప్రతిభ కనబరిచిన సిమ్మర్లను డిఎస్‌డిఒ భూపతిరావు, స్విమ్మింగ్ కోచ్ నటరాజ్, కర్నూలు డిస్ట్రిక్ట్ ఆక్వాటిక్ అసోసియేషన్ అధ్యక్షులు నరసింహాచారి, సెక్రెటరీ రామకృష్ణ యాదవ్, ట్రెజరర్ దస్తగిరి, జాయింట్ సెక్రెటరీలు రామకృష్ణ, శివరాజ్ అభినందించారు.



క్లస్టర్ యూనివర్సిటీలో ప్రతిజ్ఞ చేస్తున్న డిపిఒ, ప్రిన్సిపల్ తదితరులు

విద్యార్థుల చేతుల్లోనే భవిష్యత్తు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కుతో విద్యార్థులు మంచి నాయకులను ఎన్నుకొని మీ భవిష్యత్తు మీరే చక్కదిద్దుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి గుర్రాల భాస్కర్ పేర్కొన్నారు. బుధవారం క్లస్టర్ యూనివర్సిటీలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పంచాయతీ అధికారి గుర్రాల భాస్కర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ప్రతి విద్యార్థి భారతదేశం చరిత్ర, స్వాతంత్ర సమరయోధుల త్యాగాల గురించి పూర్తిగా తెలుసుకున్నప్పుడే రాజ్యాంగం అంటే ఏమిటో అర్థం అవుతుందన్నారు. సిల్వర్ జూబ్లీ డిగ్రీ కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ నాగరాజ్ శెట్టి మాట్లాడుతూ రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు కల్పించిందన్నారు. డాక్టర్ అక్తర్‌భాను, డాక్టర్ ఎల్లాకృష్ణ, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ గోపాల్, డాక్టర్ రవి ప్రకాష్, డాక్టర్ నాగ్ అరుణ్, డాక్టర్ ఫమీద బేగం, డాక్టర్ మల్లయ్య , డాక్టర్ బంగారు బాబు, నెక్కంటి నాగసురేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

దేశ సమైక్యతకు రాజ్యాంగమే మూలం

నగరపాలక అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్



దేశ సమైక్యత, సమగ్రతకు రాజ్యాంగమే మూలమని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ పేర్కొన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నగరపాలక కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చిత్రపటానికి అదనపు కమిషనర్, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్‌రెడ్డి, సిబ్బందితో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రతిజ్ఞ చేశారు.అదనపు కమిషనర్ మాట్లాడుతూ.. రాజ్యాంగం భారతదేశాన్ని ఐక్యంగా నిలబెట్టి ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించిందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ పరిరక్షణకు రాజ్యాంగం ఏకైక బలమైన ఆధారమని పేర్కొన్నారు. డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి రాజ్యాంగ స్ఫూర్తిని వివరించారు. కార్పొరేటర్ క్రాంతి కుమార్, డిఎస్ఒ కష్ట మోహన్, సూపరింటెండెంట్ రామకృష్ణ, మంజూర్ బాష, సిబ్బంది శ్రీకాంత్, శ్రీదేవి, అనంత వెంకటేష్, కుమార్, వీరకుమార్ పాల్గొన్నారు.

అబాకస్ లో నారాయణ విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జార్జియాలో డిసెంబర్ 4న జరిగే అంతర్జాతీయ స్థాయి అబాకస్ పోటీలకు నారాయణ పాఠశాలలో 2వ తరగతి చదివే విద్యార్థి ఎం.నిత్యశ్రీ ఎంపికైందని స్కూల్ క్లస్టర్ ప్రిన్సిపల్ అన్వర్‌బాష తెలిపారు. బుధవారం కర్నూలులోని స్థానిక మాధవ్‌నగర్‌లోని నారాయణ పాఠశాల ప్రిన్సిపల్ మహమ్మద్ అల్తాఫ్ అధ్యక్షతన బుధవారం ఏర్పాటు చేసిన అభినందన సభలో విద్యార్థిని అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ నాగేశ్వరి పాల్గొన్నారు.

హైడ్రోజన్ మిషన్ పై పిహెచ్‌డి సమర్పణ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు నగర సువర్ణంలోని స్థానిక జగన్నాథ గట్టు సమీపంలో ఉన్న ట్రిబుల్ ఐటిడిఎం విద్యార్థి అంజనా సుధీర్ పిహెచ్‌డి పరిశోధనలో నేషనల్ హైడ్రోజన్ మిషన్‌పై డాక్యుమెంట్ సమర్పించాడు. అతను సమర్పించిన డాక్యుమెంట్ అంతర్జాతీయ జర్నల్స్‌లో కూడా ప్రచురించడం పట్ల విద్యాసంస్థ ప్రొఫెసర్లు హర్షం వ్యక్తం చేశారు.

మిశ్రమ పంటలు సాగు చేయాలి

ప్రజాశక్తి-పత్తికొండ

రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా మిశ్రమ పంటలు సాగు చేయాలని పత్తికొండ ఎఒ వెంకట రాముడు సూచించారు. బుధవారం పత్తికొండ మండలం జూటూరు, నలకదొడ్డి, దేవనబండ ,చిన్నహుల్తి, హోసూరు గ్రామాలలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని ఎఒ పరిశీలించారు. వ్యవసాయ అధికారులు ఇంటింటికి వెళ్లి రైతన్న మీకోసం కరపత్రాలను రైతులకు అందజేశారు. విస్తరణ అధికారులు రియాజ్ భాషా, శ్రీనాథ్, ప్రకృతి వ్యవసాయ అధికారి అదెప్పరైతు సేవా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.